


తెలంగాణ క్యాపిటల్

మంగళవారం
13.08.2024



# ఎమ్మెల్సీ బరిలో..?
# నరేందర్ రెడ్డి

**శాసన మండలి పోరులో ఎడ్యుకేషన్ లెజెండ్**

- ట్యూషన్ చెప్పుకునే స్థాయి నుంచి విద్యాసంస్థల అధిపతిగా..
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా పోటీ చేయాలని ఆయనపై ఒత్తిడి
- ఇప్పటికే కాంగ్రెస్ అధిష్టానం నుంచి గ్రీన్ సిగ్నల్!
- ఇతర పార్టీల క్యాండిడేట్లకు దీటైన అభ్యర్థి అని అభిప్రాయం
- 2018 నుంచి పార్టీలోనే కొనసాగుతున్న వైనం
- పోటీలో నిలిచేందుకు ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం
- పోటీకి పట్టు పడుతున్న అభిమానులు

**V.NARENDER REDDY**
ALPHORES EDUCATIONAL INSTITUTIONS CHAIRMAN

V.N.R SPECIAL

ఆయన మామూలు ట్యూషన్ మాస్టర్. అది ఒకప్పుడు మాట. ఇప్పుడు ఓ విజన్‌తో నడిపిస్తున్న విద్యాసంస్థలకు అధినేత. అంతేకాదు.. రాష్ట్రంలో ప్రైవేటు విద్యా సంస్థల జేఏసి కమిటీకి అధ్యక్షుడు. ఆంధ్రా కార్పొరేట్ విద్యాసంస్థల నుంచి పోటీని తట్టుకొని సైతం సక్సెస్ ఫుల్‌గా విద్యాసంస్థను నడిపిస్తున్నారు. ఆంధ్రా విద్యాసంస్థల గుండెల్లో రైళ్లు పరిగెట్టిస్తున్నారు. చదివితే ఆ స్కూల్‌లోనే చదవాలి.. తమ బిడ్డను చేర్పిస్తే ఆ స్కూల్‌లోనే చేర్పించాలనే అభిప్రాయం పేరెంట్స్‌లో వచ్చేలా తన విద్యాసంస్థల పేరును తీసుకొచ్చారు. ఎడ్యుకేషన్‌కి ఎడ్యుకేషన్.. ఆహ్లాదానికి ఆహ్లాదం.. గేమ్స్‌కు గేమ్స్.. కల్చరల్‌కు కల్చరల్.. కంప్యూటర్ పరిజ్ఞానికి.. కంప్యూటర్ పరిజ్ఞానం.. ఇలా ఆయన విద్యాసంస్థల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఆయన ఇప్పుడు తెలంగాణ విద్యకు బ్రాండ్ అంబాసిడర్. ఆయన ఎవరో కాదు.. అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత వి.నరేందర్ రెడ్డి. అవును.. ఆయన విద్యాసంస్థలనే ఆయన ఇంటి పేరుగా మలుచుకున్న నరేందర్ రెడ్డి విద్యాసంస్థలు గుణాత్మక విద్యకు, సంచలనాత్మక ఫలితాలకు కేరాఫ్ అడ్రస్ అనే చెప్పాలి. పాఠశాలలే కాదు.. జూనియర్ కాలేజీల్లోనూ జాతీయ, రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధిసూ కార్పొరేట్ ఫలితాలకూ కేరాఫ్ అడ్రస్ అయింది. తెలంగాణలోనే మేటి విద్యా సంస్థగా భాసిల్లుతోంది. అంతటి గొప్ప పేరుతో ముందుకు సాగుతున్న నరేందర్ రెడ్డి ఈసారి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచేందుకు సిద్ధమైనట్లుగా తెలుస్తోంది. ఆది నుంచి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్న ఆయనకు అధిష్టానం నుంచి సైతం గ్రీన్ సిగ్నల్ లభించినట్లుగా సమాచారం అందుతోంది. ఇతర పార్టీలకు గట్టి పోటీనివ్వాలంటే నరేందర్ రెడ్డినే సరైన అభ్యర్థి అని అధిష్టానం నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. అందుకే.. ఇప్పటికే తన పోటీలో నిలిచేందుకు నరేందర్ రెడ్డి సైతం కసరత్తు ప్రారంభించినట్లుగా గుసగుసలు వినిపిస్తున్నాయి.

- తెలంగాణ క్యాపిటల్ బ్యూరో, కరీంనగర్



# ఎమ్మెల్సీ బరిలో.. నరేందర్ రెడ్డి?




## ఎంత ఎదిగినా అదే ఆదరణ

అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి ట్యూషన్ మాస్టర్ నుంచి ఓ విద్యాసంస్థల అధినేత వరకు ఎదిగారు. తన జీవితంలో ఆయన ఎన్నో ఎత్తుపల్లాలను చూశారు. అందుకే కాబోలు ఎంత ఎదిగినా ఒదిగి ఉండే మనస్తత్వం ఆయన సొంతం. తన మరోసారి జీవితాన్ని ఇచ్చిన తన విద్యాసంస్థలే ఆయన ఆశ.. ఆయన శ్వాస. విద్యాసం వత్సరం ప్రారంభం కాబోతున్నది అంటే.. విద్యార్థుల అడ్మిషన్ నుంచి ఉపాధ్యాయుల రిక్రూట్‌మెంట్ వరకు అంతా ఆయనే చూసుకుంటారు. విద్యారంగంలో వస్తున్న కొత్త కొత్త మార్పులకు అనుగుణంగా తన స్టాఫ్‌ను రెడీ చేస్తుంటారు. మరోవైపు.. విద్యార్థులు సైతం కేవలం విద్య పరంగానే కాకుండా క్రీడా, కల్చరల్, ఆయా రంగాల్లో ఆసక్తి చూపేలా ప్రోత్సహిస్తూ ఉంటారు. నిత్యం ఏదో ఒక యాక్టివిటీ నిర్వహిస్తూ.. స్వయంగా ఆయనే పాల్గొంటూ విద్యార్థుల్లో ఉత్సాహం నింపుతుంటారు. నేటి పిల్లలే రేపటి భావిభారత పౌరులంటూ గుర్తుచేస్తూ పిల్లల్లో నూతనోత్తేజం తెచ్చేందుకు ప్రయత్నం సాగిస్తుంటారు. అలా నరేందర్ రెడ్డి మాటలు ఒంటబట్టించుకున్న చాలా మంది విద్యార్థులు జాతీయ స్థాయి వరకు వెళ్లి ఎన్నో అవార్డులు, రివార్డులు సైతం సాధించిన దాఖలాలు ఉన్నాయి.

## రాష్ట్రం దాటి మహారాష్ట్ర వరకూ..

ఒకప్పుడు తెలంగాణకే పరిమితమైన అల్ఫోర్స్ విద్యాసంస్థలకు ఇప్పుడు పొరుగు రాష్ట్రాల నుంచి సైతం డిమాండ్ వస్తోంది. కేవలం కరీంనగర్ నుంచే ప్రారంభమైన ఈ విద్యాసంస్థలు.. ఇంతింతై వటుడింతై అన్నట్లుగా ఒక్కో మెట్టు ఎక్కుతూ తన సంస్థలను విస్తరింపజేస్తున్నారు. కరీంనగర్‌ను దాటి వరంగల్, మంచిర్యాల, జగిత్యాల, నిజామాబాద్ , బైంసా , ఆర్మూర్ , హైదరాబాద్ తోపాటు మహారాష్ట్ర వరకూ తన విద్యాసంస్థలను నెలకొల్పారు. 2024-25 విద్యాసంవత్సరంలో కరీంనగర్‌లోనూ వివిధ ప్రాంతాలలో కొత్త బ్రాంచీలను ప్రారంభించారు. సీతారాంపూర్‌లో ప్రత్యేకంగా అల్ఫోర్స్ ఎలైట్ పేరుతో బాలిక రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, కొత్తపల్లిలో అల్ఫోర్స్ ఎక్సలెన్స్ పేరుతో బాలుర రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, వావిలాలపల్లిలో 6 నుంచి 10వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక బాలికల డే స్కాలర్ స్కూల్‌ను ప్రారంభించారు. అటు.. హుజూరాబాద్‌లోనూ అల్ఫోర్స్ జీనియస్ స్కూల్‌ను నెలకొల్పారు. నిజామాబాద్‌లో ఐఐటి, నీట్ కోచింగ్ కోసం అల్ఫోర్స్‌ను స్థాపించారు. గాయత్రినగర్‌లో బాయ్స్, గర్ల్స్ హాస్టల్స్ ఏర్పాటు చేసి విద్యనందిస్తున్నారు. హన్మకొండ జోన్‌లో ఈ ఏడాది భీమారంలో బాలర రెసిడెన్షియల్ కళాశాలతో పాటు వరంగల్‌లోని పోచమ్మ మైదాన్‌లో బాలిక రెసిడెన్షియల్ కళాశాలను స్థాపించారు. నిర్మల్ జిల్లాలో అల్ఫోర్స్ బాలికల డే రెసిడెన్షియల్ కళాశాల ప్రారంభించబోతున్నారు. అటు ఆర్మూర్‌లోనూ జూనియర్ కళాశాలను స్థాపించారు. ఇంటర్ విద్యతోపాటు ఐఐటి, నీట్ కోచింగ్ అందిస్తున్నారు. మంచిర్యాల జిల్లాలో ఈ ఏడాది అల్ఫోర్స్ స్మార్ట్ స్కూల్‌తోపాటు ఏసీ జూనియర్ కళాశాలను స్థాపించారు.

## పోటీ చేయాలంటూ అభిమానుల ఒత్తిడి

మరోవైపు.. పార్టీ నుంచి సపోర్టుతోపాటు ఎమ్మెల్సీగా పోటీచేయాలంటూ నరేందర్ రెడ్డి అభిమానుల నుంచి సైతం ఆయనపై తీవ్ర ఒత్తిడి కనిపిస్తోంది. ఎలాగైనా మీరు పోటీ చేయాల్సిందే సర్ అంటూ నరేందర్ రెడ్డిని కోరుతున్నారు. అభిమానుల తీవ్ర ఒత్తిడితో నరేందర్ రెడ్డి సైతం పోటీ చేయాలని నిర్ణయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది. మరోవైపు.. కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో నరేందర్ రెడ్డి విద్యాసంస్థలు ఉన్నాయి. ఆయన దగ్గర చదువుకున్న స్టూడెంట్లూ వందల సంఖ్యలో ఉన్నారు. ఆయన విద్యాసంస్థల్లో పనిచేసే స్టాఫ్ ఈ నాలుగు జిల్లాల పరిధిలో 5వేల వరకు ఉన్నారు. దాంతో గెలుపు సైతం నల్లేరు మీద నడకే అవుతుందని అభిమానులు చెప్పినట్లుగా సమాచారం. వీటన్నింటికితోడు రెడ్డి సామాజికవర్గం కావడంతో.. ఆ నాలుగు జిల్లాల పరిధిలోని రెడ్డిలు సైతం సపోర్టుగా నిలుస్తారనే నమ్మకమూ వారిలో కనిపిస్తోంది. దాంతో వార్ వన్ సైడ్ అయ్యే అవకాశాలే మెండుగా ఉన్నాయని అందరు అభిప్రాయపడుతున్నారు.

## 2018లో కాంగ్రెస్ గూటికి..

రాష్ట్రవ్యాప్తంగా తనకంటూ ఓ ఐకాన్‌ను సృష్టించుకున్న అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి ఇప్పుడు కాస్త పొలిటికల్ మీద దృష్టి సారిస్తున్నట్లుగా తెలుస్తోంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి విషయంలో ప్రముఖంగా ఆయన పేరే వినిపిస్తోంది. 2018లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అప్పటి నుంచి ఆయన పార్టీనే పట్టుకొని ఉన్నారు. ఆ సమయంలో అసెంబ్లీ టికెట్ ఆశించినా తరువాత పెద్దగా ఆయన ఆసక్తి చూపలేదు. దాంతో ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ తరఫున క్యాంపెయిన్ నిర్వహించారు. ఆ తరువాత జరిగిన పలు ఎన్నికల్లోనూ తన వంతు పాత్ర పోషించారు. మొన్నటి 2023 అసెంబ్లీ ఎన్నికల వేళ కూడా నరేందర్ రెడ్డి పేరు ప్రముఖంగా తెరపైకి వచ్చింది. కానీ.. పోటీ చేసేందుకు ఆయన పెద్దగా ఆసక్తి చూపలేదు. మరోవైపు.. ఎంపీగానూ పోటీచేస్తారని పలు వార్తలు వచ్చాయి. ఆ దిశగానూ ఆయన ఆలోచన చేయలేదు.

## ఎమ్మెల్సీకి సై

దశాబ్ద కాలం తరువాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. మొదటి నుంచి నరేందర్ రెడ్డి సైతం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నారు. దాంతో ఈసారి ఆయన పట్టభద్రుల ఎమ్మెల్సీగా కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలోకి దిగాలని డిసైడ్ అయినట్లుగా తెలిసింది. అయితే.. ఈ మేరకు అధిష్టానం సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. కేవలం జిల్లా వరకే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆయన విద్యాసంస్థలు కొనసాగుతుండడంతో.. ఆయా జిల్లాల పరిధిలోని పట్టభద్రులు తనకు మద్దతుగా నిలుస్తారని నరేందర్ రెడ్డి ఆలోచన. అయితే.. కాంగ్రెస్ అధిష్టానం సైతం అదే ఆలోచన చేస్తున్నట్లుగా తెలిసింది. రాష్ట్రవ్యాప్తంగా ఆయనకున్న పలుకుబడితో ఇతర పార్టీల అభ్యర్థులకు గట్టి పోటీనిస్తారని నమ్ముతోంది. అందుకే.. ఆయననే బరిలోకి దింపాలని నిర్ణయానికి వచ్చినట్లుగానూ తెలుస్తోంది.

## పార్టీలోనూ పలువురి ఆశీస్సులు

నరేందర్ రెడ్డి క్రియాశీల రాజకీయాల్లోకి రావాలని 2018లోనే నిర్ణయించుకున్నారు. అందుకే ఆయన కాంగ్రెస్ పార్టీని ఎంచుకొని అందులో చేరిపోయారు. అయితే.. ఆ తరువాత నిత్యం కాంగ్రెస్ ప్రముఖులను కలుస్తూ.. వారితో టచ్‌లో ఉంటూ వస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రులు శ్రీధర్ బాబు , ఉత్తమ్ కుమార్ ఇటీవల హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి గెలుపొందిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులు సైతం నరేందర్ రెడ్డికే ఉన్నాయని టాక్. మరోవైపు.. విస్తృత సంబంధాలు ఉండడం.. విద్యావేత్త కావడంతో నరేందర్ రెడ్డికే ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని స్థానిక నేతలు సైతం మద్దతుగా నిలుస్తున్నారని సమాచారం.

## ప్రతి ఏటా ర్యాంకుల పంట

రాష్ట్రవ్యాప్తంగా అల్ఫోర్స్ విద్యాసంస్థలకు, అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి ఆ స్థాయిలో పేరువస్తోందంటే అందుకు కారణం నరేందర్ రెడ్డి నిబద్ధత అనే చెప్పాలి. ఏ బ్రాంచిలోనూ విద్యలో నాణ్యత పోకుండా.. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చూపకుండా ప్రతీ బ్రాంచీలోనూ ర్యాంకులు వచ్చేలా నిత్యం సమావేశాలు, సమీక్షలు నిర్వహిస్తూ సిబ్బందిని ప్రోత్సహిస్తూ వస్తున్నారు. అందుకే.. ఏటా ఏ ఫలితాలు విడుదలైనా అల్ఫోర్స్ ప్రభంజనం అంతా ఇంతా కాదు. రాష్ట్ర నుంచి జాతీయ స్థాయి వరకు ఉత్తమ ర్యాంకులు ఆ విద్యాసంస్థలకు దాసోహం అవుతున్నాయి. 2024 సీనియర్ ఇంటర్ ఎంపీసీలో 993 మార్కులతో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంఈసీ విభాగంలో 494 మార్కులతో అగ్రస్థానం కొట్టారు. అటు ఐఐటీ జేఈఈ మెయిన్స్‌లోనూ జాతీయ స్థాయిలో 252వ ర్యాంకుతోపాటు 461 మంది విద్యార్థులు ఐఐటీ అడ్వాన్స్‌డ్ పరీక్షకు అర్హత సాధించడం విశేషం. 66 మంది ఎన్ఐటీలలో సీట్లు సాధించారు. ఇక ఎస్సెస్సీ ఫలితాల్లోనూ 135 మంది 10 జీపీఏ, 139 మంది 9.8 జీపీఏ సాధించారు. సిబిఎస్ఈ ఫలితాల్లో గ్రేడ్ 10లో 500 మార్కులకు గాను 493 మార్కులతో ఇద్దరు విద్యార్థులు, గ్రేడ్ 12లో 483 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. మరోవైపు.. నీట్ 2024 ఫలితాల్లో 691, 671, 650, 647, 639, 619, 619, 613, 613, 604 మార్కులతో దాదాపు 130 మంది విద్యార్థులు ఎంబీబీఎస్‌లో సీట్లు సాధించడం గొప్ప విశేషం.




